ఆదివారం

ప్రజాశక్తి

మార్చి 17, 2002

విశిష్ట రాజకీయ పక్షం సి.పి.యం.

హ్యాపీ బర్త్‌డే

(17-3-2002 నుండి 23.3.2002

గుంతి కళ్యాణి, 6సం॥,
17.3.1996, వాణిశ్రీ, సురేందర్
మాసాయిపేట, మెదక్ జిల్లా.

యర్రంశెట్టి అనూష, 4సం॥,
18.3.1998, సరోజమ్మ, శ్రీనివాసులు
శంకరాపురం, కడప.

జె. సాత్విక్, 3సం॥,
18.3.1999, వందన, బాబూరావు.
ముషీరాబాద్, హైదరాబాద్.

బి. శ్యామ్ అభినవ్, 4సం॥,
19.3.1998, మాధవి, మల్లిఖార్జునరావు
ఎన్.టి.ఆర్.నగర్, నెల్లూరు.

కొడాలి చరిత శ్రీ 3సం॥,
19.3.1999, పద్మజ, మేఘనాథ్
మొఘల్‌రాజపురం, విజయవాడ.

ఇమామ్ హుస్సేన్, 2సం॥,
19.3.2000, నాగూర్‌బీ, వలీ.
దర్శి

రీతు పృథ్విల, 3సం॥,
18.3.1999, మధావిమాల, బాలాజీగౌడ్
రకపల్లి, ఖమ్మంజిల్లా.

పి. అఖిల్, 6సం॥,
20.3.1996, రాధిక, మురళీధర్.
కమలానగర్, హైదరాబాద్.

సాకేత్, 4సం॥,
20.3.1998, వేణి, రాఘవరెడ్డి
పైనూరు, యద్దనపూడి, ప్రకాశంజిల్లా

ఈశ్వర వినయ్‌కుమార్, 4సం॥,
20.3.1998, శారద, బాలయ్య
యూసుఫ్‌గూడ, హైదరాబాద్.

సి. ఫణీంద్ర మహేశ్వర్ 1సం॥,
21.3.2001, అజిత, భాస్కర్
తిలక్‌రోడ్, రాజమండ్రి.

పృథ్వీరాజ్, 2సం॥,
21.3.2000, రాజేశ్వరి, కాశయ్య
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

శౌంరి పూజిత, 2సం॥,
21.3.2000, అంజని, జగన్
హనుమంతపురం, కృష్ణాజిల్లా.

ఇమ్రాన్ సిద్ధిఖ్, 1సం॥,
22.3.2001, ఉశేన్‌బీ, మదార్‌వలీ
ఏకోదూరు, కర్నూల్ జిల్లా.

కౌసల్య, 4సం॥,
22.3.1998, శంకరమ్మ, రాబర్ట్
అమరచింత, మహబూబ్‌నగర్ జిల్లా.

జి. ఉమారాణి, 5సం॥,
23.3.1997, లక్ష్మి, వెంకటస్వామి
వరిదెల, కొల్లాపూర్.

హానీ, 2సం॥,
23.3.2000, సుధ, సంపత్
గిర్మాజీపేట, వరంగల్.

ఆర్. లెనిన్‌కుమార్, 7సం॥,
23.3.1995, మహాలక్ష్మి, సోమేశ్వర్
మధురవాడ, విశాఖ.

ం లేదని బెంగపడుతూ దారిలో వెళ్తున్న

ు. కేవలం అది బతకడానికి కావాల్సినంత
ానికి ఆకలి పెరిగే మార్గం చెప్పరూ' అని

్నించాడు.
డు కట్‌లెట్లు, మూడు ప్లేట్ల పలావు, ఏడు
డు.

్రం మనిషిలాగా తింటోంది. దానికి ఏం
డు.

కలంస్నేహం

పేరు : మండా సాయి భార్గవి
వయస్సు : 12
చదువు : 7వ తరగతి
హాబీలు : బొమ్మలు వేయడం, కవితలు రాయడం, గృహాలంకరణ
పూర్తి చిరునామా : డాటరాఫ్ మండా నారాయణమూర్తి, వుడా కాలనీ, ఫేజ్-1, ఎంఐజి-2-46, విజయనగరం

పేరు : పాతూరి సతీష్‌కుమార్
వయస్సు : 9
చదువు : 4వ తరగతి
హాబీలు : క్యారమ్స్ ఆడటం, దినపత్రికా పఠనం
పూర్తి చిరునామా : సన్నాఫ్ పాతూరి బాలయ్య, గ్రా : మోతె, మం : లింగంపేట్, జి : నిజామాబాద్-503120

పేరు : ఎం. విద్యాసాగర్‌రావు
వయస్సు : 14
చదువు : 9వ తరగతి
హాబీలు : క్రికెట్, కబాడీ, వాలీబాల్ ఆడటం, లెక్కలు చేయడం
పూర్తి చిరునామా : కేరాఫ్ సిఎహెచ్ స్కూల్, చింతపల్లి, విశాఖ జిల్లా

కారులు

పి.
ుబ్రహ్మణ్యం
వ తరగతి
డ్‌పి స్కూల్,
పర్ణశాల

ఎం.ఎల్
గౌతంరెడ్డి,
ూలసుబ్బయ్య
విద్యానికేతన్
మార్కాపూర్

టిప్స్ ఫర్ ఎగ్జామ్స్

బాలలూ,

ఈ వారంలో కొందరికి పరీక్షలు మొదలవుతున్నాయ్ కదా. పరీక్షకు వెళ్ళేటప్పుడు, వెళ్ళాక ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం. పరీక్ష సమయానికి కనీసం గంట లేదా రెండు గంటలు వీలైతే ఇంకా ఎక్కువ ముందే చదవడం ఆపేస్తే మంచిది. పరీక్షకు వెళ్తూ కూడా చదివేవారు ఉన్నారు. ఆ సమయంలో చదవడం వల్ల అదనంగా వచ్చేదానికంటే కంగారులో మర్చిపోయే అవకాశాలు ఎక్కువ ఉంటాయి. కనుక పరీక్షకు వెళ్తూ బస్సులోనో, ఆటోలోనో కూర్చొని చదివే ప్రయత్నాలు చేయకండి. ప్రశాంతంగా ఉండి వీలైనంత మేరకు పాఠ్యాంశాలను పునశ్చరణ చేసుకోండి. అలాగే పరీక్ష రాయడానికి కావాల్సిన మెటీరియల్ అంతా దగ్గర ఉంచుకోవాలి. ప్యాడ్, పెన్, గణితం, సైన్స్‌లాంటి పరీక్షలకు కావాల్సిన ఇతర సామాగ్రి ఉండేలా చూసుకోవాలి. చిన్న చిన్న వస్తువులను మరిచిపోవడం వలన తీరా పరీక్ష రాసే సమయానికి అనవసరమైన ఆదుర్దా, ఆందోళన మొదలవుతాయి. ఇవి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇక ముఖ్యమైన విషయం మన దస్తూరీ ఎంత బాగా ఉన్నదనేది. ప్రశ్నలకు మనకు కచ్చితమైన జవాబు తెలిసినా వాటిని సరిగా రాయకపోతే లాభం ఉండదు. కనుక మనం ఎంత బాగా రాసామన్నదాన్ని బట్టే మార్కులు వేయడం ఉంటుంది. వీలైనంత మేరకు బాగా కుదించి రాయడానికి ప్రయత్నించాలి. ఈ క్రమంలో సమయాన్ని గుర్తించకుండా నెమ్మదిగా రాస్తే లాభం లేదు. ఎందువల్లనంటే అసలు సమయం అయిపోయి తెలిసిన ప్రశ్నలకు కూడా జవాబులు రాయలేని పరిస్థితి తలెత్తుతుంది. కనుక అక్షరాలను స్పష్టంగా రాయడంతో పాటు నిర్దిష్ట సమయంలోనే ఒక్కో జవాబు పూర్తి చేయడం అవసరం. ఆ విధంగా చేస్తేనే కచ్చితంగా అన్ని ప్రశ్నలకు జవాబు రాయడం సాధ్యమవుతుంది.

అలాగే పరీక్షకు ముందు రోజు రాత్రి అర్ధరాత్రి వరకూ మేల్కొని చదవకూడదు. దీని వలన పరీక్షకేంద్రంలో నిద్ర వచ్చి చికాకుగా ఉండి తెలిసిన సమాధానాలు కూడా సరైన రీతిలో రాయలేకపోయే అవకాశం ఉంది. దీని వలన పరీక్ష నష్టపోవడం కూడా జరగవచ్చు. ఆ రాత్రికి రాత్రి చదవడం వలన మీరు అధికంగా సంపాదించే మార్కుల కన్నా అప్పటి వరకు చదివిందాంట్లో ముఖ్యమైనవి ఏవైనా మర్చిపోయే అవకాశం ఉంటుంది. కనుక ఆ విధంగా చేయకుండా సరిపడా నిద్రపోయి ఫ్రెష్‌గా పరీక్షకేంద్రానికి వెళ్ళండి. సమయాన్ని వృధా చేయకుండా పరీక్షలు బాగా రాయండి. బెస్టాఫ్ లక్...

రుక్మిణి

అవాళ పంతులు గారు పేపరు ముందేసుకుని ఒక్కడే రావి చెట్టు క్రింద బుర్ర గోక్కుంటూ, జుత్తు పీక్కుంటూ ఏవో లెక్కలు కడుతున్నాడు. ఉండుండి తనలో తానే పగలబడి నవ్వడం... ఒక్క కుదుపుతో మోకాళ్ళ మీదకెగిరి, పంచె జారడంతో లటుక్కున కూలబడుతున్నాడు. మరోసారి ఆకాశంలోకి గుడ్లు మిటకరించి రెండు చేతులూ పైకెత్తేసి తీవ్రంగా పెదవి విరిచి, పండ్లు పట పట నూరి చేతులు.... పిడికిళ్ళు మడిచి రాతి చప్టామీద అసహనంగా' గుద్దేస్తున్నాడు –

అట్లా సరిగ్గా ఓ అరగంట ఈ తంతగమంతా కానిచ్చి 'ఉస్సు'రని లేచి చెట్టు బోదకు జారగిలబడ్డాడు – అప్పటికి యాద్గిరి బీడీ దమ్ము పీక్కుంటూ వచ్చి కూలబడి హుషారుగా రెండు లొటికెలు వేశాడు!

"పంతులుగారో... ఇంగమనం యవసాయం బంద్! మొత్తానికి మొత్తం టోటల్" చాలా ఇష్టంగానే వాడు మాట ముగించే సరికి అంతదూరం నుండి వాడి అయ్య సోమయ్య పరమ చండాలంగా బూతులు తిడుతూ చేతులాడిస్తూ విసురుగా వచ్చి పడ్డాడు–

"సూడండి పంతులో... ఈడు యవసాయం చెయ్యడట... నన్నూ చెయ్యొద్దంటాడు – ఇదెక్కడి గోరం... గోరం..."

పంతులు పరమ పవిత్రంగా కండ్లువిప్పి బహు మెచ్చుకోలుగా యాద్గిరి భుజం తట్టాడు. వాడేమో బురబుర బూరెలా వుబ్బి, తండ్రికేసి కాండ్రింపుగా చూశాడు.

"వారీ... వాడనేదే బెటరు... హమ్మా... పొద్దట్నుంచీ బడ్జెటు లెక్కలు తిరగేసి మరగేసి చూస్తున్నా... దీన్లో అన్నీ మీ రైతులకు కలిసొచ్చే సంగతులే కనబడుతున్నాయి–అయితే అదంతా మీరు యవసాయం పూరాగా మానేస్తే గానీ మీకు ఏ చీకాకులూ... చీదులాటలూ వుండవన్నమాట!"

సోమన్నకు శోషవచ్చినట్లయి నోరంతా తెరిచి దడాలుమని యాద్గిరి పక్కనే కూలబడిపోయాడు –

"ఈ యవసాయం యవ్వారం ఎంతమాత్రం గిట్టుబాటు కాదని మన ఆర్థికమంత్రి సిన్హాగారు తెగేసి చెప్తున్నారు గదా... అందుకే ఎస్.ఎస్.పి. ఎరువుల ధరలు టన్నుకు 50 రూపాయలు పెంచి మేలు చేసినారు – అసలు సూత్రం – మన దేశ ప్రజలు... రైతన్నలు ఆరుగాలం... సంవత్సరాల తరబడి కష్టం పడడవేగానీ 'సుఖం' అస్సలెరగరు! అందుకే కేసులు.. బాక్సుల కొద్దీ విదేశీ మద్యం సరఫరాగ్గాను వాటి ధర – మీదటాక్సు బాగా తగ్గించేశారు. మన రైతన్నలకు అవి అందుబాటులోకి రావాలె! అట్లానే మంచి ఖరీదైన సిగరెట్లు.. చవక చేసి పారేశారు – యాద్గిరిగాని భవిష్యత్ జీవితమంతా అట్లా బడా బడాయి బాబులతో సరిసమానంగా వుంచడానికే మన సిన్హాగారి ఆలోచన...

అప్పటికే యాద్గిరి హుషారెక్కి పులకరించి పోతుంటే వాడి అయ్య గుండె ఆగిందో లేదో తెలవదుగానీ... శోషవచ్చినట్లయి చప్టామీద మూర్ఛలోకి 'గోరం... గోరం' అని కలవరిస్తూ జారుకున్నాడు.

అప్పటికి ఎండ ఇంకా బాగా ముదరలేదు గానీ... దూరంగా జక్కులోడు వాడి డొక్కు సైకిలు, అతికష్టంగా కదులుతున్నా – దాన్నే చెవట్లు గక్కుతూ పళ్ళు బిగబట్టి అతికష్టంగా తొక్కుకుంటూ వురుగేదో తరుముతున్నట్లు అక్కడికి వస్తున్నాడా.. చిత్రం... వాడి వెనకాతలే కొంపలంటుకు పోతున్నట్లు వాడి పెండ్లాం రొప్పుతూ, రోజుతూ వురుకులు పరుగుల్తో వచ్చి వాడి సైకిలు హేండిలందుకుని ధిక్కారంగా జక్కులోడ్ని దవాయిన్రా నిలబడింది. వాడు నిలువు గుడ్లతో బేజారెత్తి పోతున్నాడు.

"చెప్పవయ్యా... జల్ది చెప్పు... అరిజంటుగా స్కూటరు బండి కొంటవా–లేదా?" జక్కులోడి భార్య రొప్పుతూ అంది. వాడు దిగాలు పడి పంతులుగారి వంకా, చింతలేకుండా చిందులేస్తున్న యాద్గిరి వంకా 'బేరు'మని చూశాడు–

"అరె... గీ డొక్కు సైకిలే నా బతుక్కి ఎక్కువ – మళ్ళా స్కూటరేంది? అసలుదాని వెనకాతల కూకోడమే నాకు చేతగాదాయె!" లబలబలాడాడు వాడు.

"అట్లనా... నాల్రోజులు సవారి చేస్తే అదే వస్తది గానీ.. ముందు ఆ గిత్తనో–ఆబర్రెనో బేరం పెట్టు... డోర్నకల్ కాడ మిత్తి కూడా లేకుండా వాయిదాల పద్ధతి మీద స్కూటరు బండిస్తుండ్రు... చిలకాకు పచ్చదో... బాలనాగమ్మ కుంకం రంగుదో ఓటి కొనుక్కుని 'జుర్రు'మని గీ ఊర్లె నువు దిరగాల్నని – తిరిగితే నేను చూడాలె... గంతే!"

బడ్జెట్ భాగోతం

యాద్గిరి చిందులాపి నిలువుగుడ్లేశాడు. ఈ కథ మరో అర్థంగాని మలుపులు తిరుగుతుంది–అసలు అట్లాంటి కనీవినీ ఎరగని ఆలోచన ఆమెకు రావడం వెనక మతలబేదో వుంది గాకవుంది!

"గద్సరెగాని చెల్లెమ్మా... వాడు స్కూటరు బండి కొంటడు... దాన్ని ఎట్లా నడపాల్నో... గేర్లు.. పీర్లు వాటి సంగతీ – క్లచ్చులు అదిమి పిచ్చగా ట్రయినింగిచ్చే సంగతి నాదిగానీ.. అది సరే... స్కూటరు బండికేం పెడతవ్! దాణా... దాణా... గావాలె... గుగ్గిళ్ళు... గుడారం.. కుడితి.. కుడితి యాడ్నుంచి తెచ్చిపోస్తవ్.. పెట్రోలు..."

"చాల్లె అన్నా.. మా 'డ్వాక్రా మహిళా' గుంపందరం దాని సంగతి బాగానే ఆలోచన చేసినం... పెట్రోలు–డీజిలుకు మొన్న ఒక రూపాయి.. అంతకు ముందో రూపాయి మన సింహం గారు తగ్గిచ్చిపారేసి లెక్కలు కూడా చెప్పేసినారు–ఇరవై లీటర్లకు నలభై రూపాయల ఆదా అవుతుందాయెె! ఎట్ల పోగొట్టుకుంటమే... మనకు ఆదా గాదా...

పంతులుగారు ఈలే వేశాడో... కీచుకేకో... మరేదోగానీ అక్కడున్న వాళ్ళందరూ దెబ్బకు హడలిపోగా.. ఆయనకు బాగా హుషారెక్కి గొంతు సవరించుకుని పేపరు తిరగేసి మళ్ళా 'సింహం'గారి లెక్కలకు తగులుకున్నాడు–

"అద్గదీ... డ్వాక్రాగుంపు... గ్యాసుబండలు... గ్యాసుబండ ఖరీదు కనీసం ఓ 40 రూపాయలు పెంచిపారేసినారు... పెట్రోలు ధర ఒక రూపాయి తగ్గించినారు – కరక్టు! ఆర్థికమంత్రి గారు అంచనా సరిగ్గా సరిపోయింది –ఓహో... అమోఘం... ఈ బడ్జెటు ఇంత పకడ్బందీగా తయారు చేసి ప్రతిదానికీ ప్రత్యామ్నాయం చూపించడం మెడమీద బుర్ర వున్నవాడివల్ల కాదంటే కాదు – ఛాలెంజ్... ఇటు ధరల పెరుగుదల... అటు మరో రూపేణా తగిన ఆదా...

"గదే... అట్లా ఆదా చేసి పొదుపుగా బతుకుదామంటే ఈయన వినిపిచ్చుకోడం లేదు...

జక్కులోడు సైకిలు జారవిడిచి దభాల్న కూలబడ్డాడు–

"ఒరే... ఆడకూతురు... అంతగా ఆరాటపడుతుంటే నీకేం పుట్టిందిరా..! అటు ఆదా.. ఇటు దర్జా... వెంటనే పాలిచ్చే పాడిగేదెనూ, అరకకట్టే ఆంబోతులాంటి గిత్తనూ అమ్మిపారేయ్...

పంతులుగారికి కచ్చితంగా సిన్హాగారి సల్లని చూపుల దెబ్బకు 'బడ్జెటు పిచ్చి' బాగా ఎక్కిందని ఆ దారినపోయే వాళ్ళంతా గొణుక్కుంటున్నారు! ★

రాజధానికే పరిమితం కానున్న జాతీయ క్రీడలు

మెండా రామకృష్ణ



జాతీయ క్రీడలు జరగనున్న లాల్‌బహదూర్ స్టేడియం

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న జాతీయ క్రీడలు కేవలం రాజధానికి మాత్రమే పరిమితం చేయడం సరికాదని క్రీడా సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే జాతీయ క్రీడలను రాష్ట్రంలో ముఖ్యమైన ప్రాంతాలలో నిర్వహించడం వల్ల ప్రజలలో క్రీడా చైతన్యం కూడా ఏర్పడుతుందనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దాదాపు విస్మరించిందనే చెప్పవచ్చు. ప్రస్తుతం 250 కోట్ల రూపాయలు వెచ్చించి హైదరాబాద్‌లో అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన క్రీడా ప్రాంగణాలు నిర్మించడం హర్షించదగిన విషయమే. వాస్తవాన్ని పరిశీలించినట్లయితే రాష్ట్రంలో హైదరాబాద్‌లోనే కాక విజయవాడ, విశాఖపట్నం, కర్నూల్ వంటి నగరాలలో అంతర్జాతీయ ప్రమాణాలు గల క్రీడా ప్రాంగణాలు వున్నాయి. వీటితోపాటు కోట్లాది రూపాయలు వెచ్చించి సగం వరకు అర్ధాంతరంగా నిలిపివేసిన అంతర్జాతీయ స్టేడియాలు కూడా వున్నాయి. విజయవాడ పటమటలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న అత్యుత్తమ ప్రమాణాలు కలిగిన ఇండోర్ స్టేడియానికి నిధులులేక విజయవాడ నగరపాలకసంస్థ నిర్మాణపు పనులు నిలిపివేసింది. దాదాపు ముప్పావు వంతు పనులు పూర్తయ్యాయి. కనీసం మరో 50 లక్షల రూపాయల వరకు వెచ్చిస్తే అంతర్జాతీయ ప్రమాణాలుకలిగిన ఇండోర్ స్టేడియం తయారవుతుంది. లక్షలాది రూపాయలు వెచ్చించి సింగ్‌నగర్‌లో నిర్మించిన స్టేడియం కూడా ఎటువంటి అభివృద్ధికి నోచుకోవడం లేదు. నగరంలో ఉపయోగంలో వున్న ఒకేఒక్క అవుట్‌డోర్ స్టేడియం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం. ఇది అంతర్జాతీయ ప్రమాణాలు కలిగి వున్నప్పటికీ కేవలం క్రికెట్ మ్యాచ్‌లకు మాత్రమే పరిమితమైంది. ఇటీవల ఈ స్టేడియంలో అఖిలభారత కబడ్డీ పోటీలు కూడా నిర్వహించారు. కబాడ్డీకి పుట్టినిల్లుగా పేరుగాంచిన కృష్ణాజిల్లాలో జాతీయ క్రీడలలో భాగంగా కబడ్డీ పోటీలు విజయవాడ నగరంలోని ఐజిఎంసిలో నిర్వహించాలని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కూడా పట్టుబట్టినప్పటికి ప్రయోజనం లేకుండా పోయింది. 1994లో ఏషియన్ కబడ్డీ పోటీలు విజయవాడ నగరంలో జరిగిన విషయం విదితమే. అప్పటికంటే ఐజిఎంసి స్టేడియం నేడు ఆధునిక సౌకర్యాలతో రూపొందించబడింది. అటువంటి స్టేడియం నేడు జాతీయ క్రీడలకు పనికిరాకపోవడం అందరికీ విస్మయం కల్గిస్తుంది. నగరంలో వున్న మరో ఇండోర్ స్టేడియం డిఆర్ఎంసి. ఈ స్టేడియం ఎన్నో జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంపులకు ఆతిథ్యమిచ్చినప్పటికీ, నేడు అది ఆంధ్రా జాతీయ క్రీడలకు ఏ మాత్రం పనికి రాదని నిర్వాహకులు తేల్చి చెప్పారు. ఇక స్విమ్మింగ్ పోటీలు నిర్వహించటానికి అంతర్జాతీయ స్టాండర్డ్ కలిగిన 50 మీటర్ల స్విమ్మింగ్ పూల్ ఉంది. అయితే మరికొన్ని సాంకేతికపరమైన లోపాల వల్ల ఇక్కడ నిర్వహించడం కుదరదని నిర్వాహకులు తేల్చి చెప్పినట్లు తెలిసింది. గతంలో ఈ స్విమ్మింగ్ పూల్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలు కూడా నిర్వహించడం జరిగింది. అదే విధంగా విశాఖపట్నంలో వాలీబాల్ పోటీలు నిర్వహించేందుకు మూడు అతి పెద్ద ఇండోర్ స్టేడియంలు వున్నాయి. స్టీల్‌ప్లాంట్, కార్పొరేషన్ స్టేడియం, ఫోర్ట్ స్టేడియాలు అంతర్జాతీయ ప్రమాణాలు కలిగి వున్నాయి. ఇక్కడ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడానికి అనుకూలంగా వుంటుందని క్రీడా సంఘాలు చెబుతున్నాయి. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిగిన జాతీయ క్రీడల నిర్వహణా కమిటీ సమావేశంలో వివిధ క్రీడా సంఘాలు చెప్పిన అభిప్రాయాలను తోసిరాజని, హైదరాబాద్‌లో మాత్రమే జాతీయ క్రీడలు జరగాలని, ఇందులో ఏ మాత్రం మార్పు ఉండబోదని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ మేరకు క్రీడా షెడ్యూల్ కూడా రూపొందించినట్లు తెలిసింది. రాష్ట్రప్రభుత్వం జాతీయ క్రీడలకు కేటాయించిన 250 కోట్ల రూపాయలలో కనీసం రెండు కోట్ల రూపాయలు విజయవాడ క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి కేటాయిస్తే అంతర్జాతీయ ప్రమాణాలు కల్గిన పలు స్టేడియంలు ఏర్పడతాయి. పంజాబ్, మణిపూర్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో జాతీయ క్రీడలు జరిగిన విషయం విదితమే. అయితే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం రాజధానికే క్రీడలను పరిమితం చేయకుండా రాష్ట్రంలో వున్న పలు ప్రముఖ క్రీడా ప్రాంగణాలను ఎంపిక చేసి విజయవంతంగా క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలుచేస్తే బాగుంటుందని, రాష్ట్రంలో క్రీడలకు ఆదరణ పెరుగుతుందని క్రీడాభిమానులు అభిప్రాయ పడుతున్నాయి. అయితే వీటన్నింటికి విరుద్ధంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం జాతీయ క్రీడలను హైదరాబాద్‌కే పరిమితం చేయనుంది. మే 31వ తేదీలోగా అన్ని జాతీయ క్రీడలు నిర్వహించేందుకు స్టేడియాల నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులను ఆదేశించింది. అంతేగాక ఒక్కొక్క క్రీడ నిర్వహించే బాధ్యతను క్యాబినెట్‌లోని ఒక్కొక్క మంత్రికి అప్పగిస్తున్నట్లు రాష్ట్రప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ★



ఆకలి

నూకపంగు వెంకయ్య

సూర్యుడు ఆకాశంపై అడుగులు వేసి నడుస్తూ పడమటి దిక్కుకు చేరుకున్నాడు. పొలాలకెళ్ళిన ఆవులు ఇంటివద్ద లేగదూడల కోసం అడుగులు త్వరత్వరగా వేస్తున్నాయి. చెరువు కింద పొలం పనులకెళ్ళిన జనం ఇళ్ళకు వస్తున్నారు.

చంద్రుడు ప్రకృతి పైకి ఒక చీకటి తెరను తనతోపాటు తీసుకొచ్చాడు. అందరి ఇండ్లల్లో పొయ్యిల నుండి వచ్చిన పొగలు ఆకాశంలో మేఘాలుగా ఏర్పడు తున్నాయి. అంతకాటుక చీకటిలో అక్కడక్కడ మిణుకు, మిణుకుమంటూ, వెలిగీ వెలగకున్న వీధి లైట్ల బల్బులు.

గూడెపు పిలగాళ్ళంతా అన్నాల్దిని సెంటర్లున్న సత్తెమ్మగుడి వద్దకొచ్చారు. గుడిపక్కనే వున్న చిన్న సోములింట్లో నుండి పెద్ద పిలుపు:

"దొర్సానీ! గాస్త బువ్వ బెట్టురమ్మా". ఆ మాటకు చిన్నసోములు

"ఎవురయ్యా!? ఇయ్యాల్టపుడు బువ్వడుగుతున్నావ్" అంటూ బయటకొచ్చాడు.

"దొరా, నేను డొక్కల్లెంకటెగాణ్ణి" అంటూ ముఖం చూపించాడు యంకటి.

చిన్నసోములు యంకటి మొఖం చూసి "ఓరెంకటిగా ఎప్పుడొచ్చిర్రా. మూడ్నాలుగు యాండ్ల కింద. బచ్చిబోతిరి మల్లా ఇయ్యాలొత్తిరి యాడుంటుర్రా'' అన్నాడు ఏదో ఆప్తమిత్రుణ్ణి చూసినంత సంతోషంగా.

"యాడేముంది దొరా! యాడ మన మాదిగ దొరలుంటే మేమాడనే వుంట" అన్నాడు యంకటి దీనవదనంతో

"అది గాదురా, ఏ ఊర్లో వుంటునర్రా" మళ్ళీ సోములు ప్రశ్నం.

"కొన్ని రోజులు నందిపాడులున్నందొరా! ఇంకోన్రోజులు గరిడేపల్లిల. అట్ట ఊరూరూ తిరుక్కుంట మనూరొచ్చినం"

వీరిద్దరి సంభాషణ విన్న సోములు భార్య, వచ్చింది డొక్కల్లెంకటని గ్రహించి సిబ్బిరేకుల అన్నం దెచ్చి యంకటి డబరాలో వేసింది.

"దొర్సానీ! బాగున్నరా దొరలేడికి పోయిండ్రు"? అని సోములు కొడుకుల్ని గురించి అడిగాడు యంకటి.

'ఆఁ బాగానే వున్నం యంకటీ, మీా యారుగట్ట అందరొచ్చిర్రా'' అని ప్రశ్నించింది సోములు భార్య మాణిక్యం.

"యాడ దొర్సానీ, మొన్న తాగొచ్చి రెండ్దెబ్బలు గొడ్తే దాని తల్లి గారింటికి బోయింది. నేనూ పిల్లలే వచ్చినం" అని చెప్తూనే నడుస్తూ సత్తెమ్మ గుడివద్దకొచ్చాడు.

"ఓరెంకటేశా... ఎప్పుడొచ్చినవురా"? అన్నారు గుడి దగ్గరున్న పిల్లలు, వయసులో చిన్నోళ్ళయినా యంకటిని ఒరే అని సంబోధిస్తు తక్కువ చేసి.

"పొద్దుగూకే యాలకొచ్చిన, దొరలందరూ బాగున్నరాయా" అంటూ అందరివైపు చూసాడు యంకటి.

"బాగనే వున్నంరా! నువ్వుబాగున్నవా? పో, అందరూ పడుకుంటరు... బువ్వడుక్కోపో" అన్నారు గుడి దగ్గరున్న పిల్లలు.

"పోతున్న దొరా" అని అక్కడ నుండి కదిలాడు యంకటి.

అట్లా ఇళ్ళిల్లూ తిరుగుతూ, అన్నం అడుక్కుంటున్నాడు యంకటి. చాలా ఇండ్లు తిరిగినా ఏ ఒక్కరిద్దరో తప్పఎవరూ అన్నమెయ్యలేదు. చాలా మంది రేపు రమ్మన్నారు, కొంతమంది మేం తినడానికే లేదు నీకేడ తీసుకొచ్చి పెట్టాల అన్నారు. అట్ల అడుక్కుంటూ అడుక్కుంటూ సైదులింటికి చేరాడు.

సైదులు డిగ్రీ రెండో సంవత్సరం పక్కనే వున్న మండలంల చదువుతున్నాడు. ప్రతిరోజూ సైకిల్‌పై వెళ్ళి వస్తుంటాడు.

"దొర్సానీ! బువ్వ బెట్టురమ్మా!" అన్న మాటకు, చదువుతున్న పుస్తకాన్ని మూసి చేతిలో పట్టుకొని తలుపు తీసాడు సైదులు. ఆ చీకటిలో యంకటి రూపాన్ని పోల్చుకొని.

"యంకటీ ఎపుడొచ్చినవ్, చాన్నాళ్ళ తర్వాతొస్తివి బాగున్నవా, పిలగాళ్ళు గూడావచ్చిర్రా" అంటూ గుక్కతిప్పుకోకుండా ప్రశ్నల వర్షం కురిపించాడు సైదులు.

"సందేళప్పుడొచ్చినదొరా, అందరూ బాగనే వున్నరు, ఇళ్ళన్నీ తిర్గినా డబరడుబువ్వ దొర్కలే" అంటూ డబర చూయించాడు.

వేసవికాలం అడుగంటిన బావిలో నీరులా డబరాలో అడుగున నాలుగు మెతుకులు.

సైదులుకు యంకటంటే చాలా ఇష్టం. యంకటి వచ్చినపుడల్లా ఇద్దరూ మంచి స్నేహంగా వుండేవారు. యంకటి తాగొచ్చి జాంబవ పురాణం, రామాయణం, మహాభారతం, ఎన్నో కథలు చెప్పేవాడు. డబరా చూసే సరికి సైదులు కడుపు తరక్కపోయింది. ఇంట్లో అందరూ అన్నం తిని పడుకున్నారు. మిగిలిన అన్నం, కూరను దెచ్చి అన్నంను డబరాలో, కూరను ఓ గిన్నెలో వేశాడు సైదులు.

"దొరా! పొద్దడికలుత్త, పోరగాళ్ళ కడుపుల కాల్తుంటది, రాంగనే అయ్యా ఆకలైతుందే అని తెగ ఏడిపిచ్చిండ్రు" అని చెప్పి పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వెళ్ళాడుయంకటి.

యంకటి పోయిన సారొచ్చినపుడు మంచి సంతోషంగా వుండు, ఈసారేమైనదో చిన్నపోయి వున్నాడు అనుకుంటూ తలుపేసుకొని పడుకున్నాడు సైదులు

* * *

మరుసటి రోజు ఉదయమే అన్నాలొండుకొని కూలి పనులకు పోయారు ఊర్లో జనం. సైదులు మాత్రం ఆ రోజు యంకటితో మనస్ఫూర్తిగా మాట్లాడాలని కాలేజీకి పోకుండా ఇంటివద్దే వున్నాడు.

యంకటి ఇల్లిల్లూ తిరిగాడు. అందరూ కూలి పనులకు బోయారు. ఇంటిదగ్గరున్న చిన్నపిల్లలు ఒక్కరిద్దరే అన్నం పెట్టారు. ఆ అన్నం తీసుకొని సైదులు ఇంటికి వచ్చాడు యంకటి.

యంకటి అన్నం డబరాను

సందున పెట్టుకొని కూర్చున్నాడు. దులు ఇంట్లో నుండి బయటకు వచ్చేసరికే ఎదురుగా యంకటి.

"యంకంటీ... రా... గీడరాయి మీద కూర్చొని మాట్లాడుదాం" అని లేచి ఇద్దరూ చెరో బండరాయిపై కూర్చున్నారు.

"రాత్తిర యాడపడున్నరు యంకటీ?"

"గాడ సత్తెమ్మ గుడికాడ యాప చెట్టు కింద పండుకున్నం దొరా, మీరేంది ఇంటికాడున్నరు సదువుకు బోలేదా?" సైదులు ప్రశ్నకు జవాబిస్తూ యంకటి.

"పోలేదెంకటీ... నువ్ గిప్పుడు బోతే మల్లా రెండు మూడేండ్లకొస్తవ్.

నీతోటి మాట్లాడుదామని ఇంటికాడున్న" అన్నాడు సైదులు.

యంకటికి చాలా సంతోషమేసింది ఇంటికో ముద్దడుక్కొని తినే ఈ డొక్కలోడి గురించి మనస్ఫూర్తిగా మాట్లాడే మనుషులూ ఉన్నారనుకొన్నాడు మనసులో ఆ సంతోషంలో యంకటి నోటి వెంట మాటలు రావటం లేదు. ఇద్దరి మధ్యా మౌనాన్ని ఛేదిస్తూ సైదులు ప్రశ్న.

"ఎన్ని రోజులుంటరెంకటే ఈ ఊళ్ళె'.

"ఎన్రోజులేముందొరా, ఇయ్యాల్నే రేపో పోత" అన్నాడు నేలపై గీతలు తీనస్తూ విషాదం నిండిన ముఖమేసుకొని.

సైదులు ఒక్క క్షణం నిశ్చేష్టుడయ్యాడు. యంకటి ఎపుడొచ్చినా నెల, నెలవదిహేను రోజులుండి, కడుపునిండ అన్నం తిని, మంచి మంచి పాటలు వద్యాలు పాడేటోడు. ఈసారేమయ్యిందో అర్థమవలేదు.

"ఎందుకెంటీ? ఈ సారంత తొందరగా పోతుంర్రు" అన్నాడు విషయం తెలుసుకుందామని సైదులు.

"ఎందుకేముందొరా... నాత్తిర సూచినవ్‌గా మన గూడెమంత తిర్గినా సరిపోను బువ్వ దొర్కలే. దొరికిన దాంట్లోనే నాత్తిర కొంతిన్నం, మిగిలిన గొంత పోరగాళ్ళు దిని వరిపొలం పరిగకి పోయింర్రు" అంటూ కళ్ళెంట రెండు సుక్కలు నీరు భూమి తల్లిని తడిపాయి.

"యంకటి నువ్వు వచ్చింది రాత్తిర్నేగా, నువ్వొచ్చే నంగతి గూడెపోల్లకు ఏం దెల్సు. వాళ్ళవరకే వండుకొని తినుంటరు. ఈ రోజు నుంచి అందరూ పెడ్తర్లే" అన్నాడు సైదులు యంకటిని ఓదార్చాలన్న ఉద్దేశంతో.

"అదిగాద్దొరా రాత్తెర చాలా మందొరసాన్లు మేం బతికేదే కష్టం గుంది ఇంగ నీకేడ దేవాలయ్యా, దేనికి సూచినా రేట్లు మండిపడ్తునే. నీకు పెట్టే బువ్వ మా ఇంట్లల్లో ఎవురన్నా తింటే ఒక పూటెల్తది. మాకేమన్నా సేలా, సెల్కలా. మాయీ రెక్కాడితే డొక్కాడని బతుకులే. వానల్లేక పంటలేయలే రైతులు, ఒకటో రెండో ఆ చెరువుకింద పంతున్నయి. కూలి పన్కి పోదామంటే పొక్కిలేన్లంట, వరిగోసే మిషన్లంట, వాటితోనే పన్జేపిత్తున్నరు. మేమెట్ల బతకాల్నో ఏమో మాకే అర్థమవట్లే అని తిట్టినట్టే మాట్లాడిర్రు" అని రాత్రి జరిగిన విషయాన్నంతా చెప్పాడు యంకటి.

"యంకటీ... మీరిట్లా అడుక్కునే బదులు పనికి బోవచ్చుగా" అన్నాడు సైదులు యంకటి మనసులో ఏముందో తెలుసుకుందామని.

"మా యారు, పోరగాళ్ళు పనికేబోతరు దొరా, నేనొక్కడ్నే ఇంటి కాడుంట. తరతరాల నుండి వస్తున్న ఆచారం ఇయ్యాల్టిదా. అయినా మీ తాతల కాలాన ఒక్కొక్కళ్ళూ పది మంది పిలగాల్నిగన్నరు. వాళ్ళందర్నీ బతికిచ్చుకుంట మమ్మల్ని గూడ ఓ కంట నూచేటోళ్ళు. నెల, నెల బదిహేన్రోజులున్నంక అయిదొందలో, ఆరొందలో త్యాగమిచ్చి సాగనంపేటోళ్ళు. అయితీస్కొని పోయి మల్లా ఎప్పుడో యాడాది కొచ్చేటోన్ని. మీడొక్కల నుండి పుట్టినోళ్ళం దొరా, అందుకే మేం డొక్కలోల్ల మయినం: మన కులపోళ్ళ దవ్ప వేమెవర్నీ బువ్వడుక్కోం, అడుక్కుంటే మర్లా మా కులం తప్పు గట్టాల" అంటూ చరిత్రంతా చెప్పుకొచ్చాడు యంకటి.

సైదులుకేం మాట్లాడాలో అర్థమవలేదు. ఆకలి బాధెట్లా వుంటదో తనకు తెల్సు. ఋషైన వ్యాసుడే ఆకలి బాధను తట్టుకోలేక కాశీనగరాన్ని శపించాడు అని మనసులో అనుకుంటున్నాడు.

"పోతున్నదొరా" అని లేచి సత్తెమ్మ గుడి దగ్గరికెళ్లాడు యంకటి.

కొద్దిగా పొద్దుండగనే పరిగకి పోయిన యంకటి పిలగాళ్ళొచ్చారు. వారిని తీసుకొని సైదులు దగ్గరికొచ్చి.

"దొరా పోతున్న" అన్నాడు వచ్చే దుఃఖాన్ని ఆపుకొని జీరగొంతుతో

"యంకటీ నువ్విపుడు ఎక్కడికెళ్తవ్?"

"యక్కడకేముందొరా. ఏ ఊరికెళ్ళినా ఇదే బాగోతముంటది. ఇంగీ కాలంలో మాబోటోళ్ళే కాదు మీరు బతికేదే కష్టంగనే వుంటది అని చెప్పి బయలుదేరాడు యంకటి.

సరే పోయిరమ్మన్నట్లు బిక్క మొహంతో తలూపాడు. సైదులు కళ్ళల్లోని నీరు ఉబుకుతూ, యంకటికి చెరోవైపు పిల్లలు గిన్నెలు పట్టుకొని అయ్యా ఆకలయితుందే అని ఏడ్సుకుంటూ పోతున్న దృశ్యం మనకమనకగా కనపడుతుంది.

దేశం అభివృద్ధి చెందుతోందా? అధోగతి పాలవుతోందా? కష్టజీవుల కడుపు కొట్టే యంత్రాలతో బాగుపడేదెవరు?, కంప్యూటర్లతో మనుష్యుల కడుపులు నిండుతాయా, కష్టపడేవారు ఇంకెన్నాళ్ళిలా కడుపును నీటితో నింపాలి అని ఆలోచిస్తూ శిలాప్రతిమలా నిల్చుండిపోయాడు సైదులు. ★

కులాతీత వివాహావేదిక

వధువు కావలెను

✡ 37/గుండెనొప్పితో భార్య చనిపోయిన/ట్రెజరీ ఆఫీస్‌లో ఉద్యోగం చేయుచున్న కృష్ణాజిల్లా వరుడికి 32 ఏళ్ళ వయస్సు/5'.4" ఎత్తు గల వధువు ఏ జిల్లా నుండైనా కావలెను. బాక్స్ నెం : **171** కేరాఫ్ ప్రజాశక్తి

✡ 29/ఎంబిబిఎస్/5'.9" ఎత్తు/ 10వేల ఆదాయం గల విశాఖ జిల్లా వరుడికి తగిన వధువు కావలెను. బాక్స్ నెం : **173** కేరాఫ్ ప్రజాశక్తి

వరుడు కావలెను

✡ 27/10వ తరగతి/5'.8" ఎత్తు/ ఎరుపు/ నెలకు 2,000 ఆదాయం/ప్రమాదంలో భర్త చనిపోయిన తూర్పుగోదావరి జిల్లా వధువుకు 40 ఏళ్ళ వయస్సు/5'.10" ఎత్తు/ఎరుపు/ నెలకు 5,000 ఆదాయం గల వరుడు ఏ జిల్లా నుండైనా కావలెను. వధువుకు 7 ఏళ్ళ పాప వున్నది. సంప్రదించండి బాక్స్ నెం : **170** కేరాఫ్ ప్రజాశక్తి

✡ 20/ఉద్యోగం చేయుచున్న కృష్ణా జిల్లా వధువుకు 5'.6" ఎత్తు/ఉద్యోగం చేసే వరుడు ఏ జిల్లా నుండైనా కావలెను. సంప్రదించండి బాక్స్ నెం : **172** కేరాఫ్ ప్రజాశక్తి

అలరించిన కార్టూనోత్సవం



ప్రజాశక్తి కార్టూనిస్ట్ గంగాధర్ వేసిన కార్టూన్లను ఆసక్తిగా తిలకిస్తున్న 'బాపు'

నవ్వడం ఒక భోగం !
నవ్వించడం ఒక యోగం !
నవ్వక పోవడం ఒక రోగం ! అనే నానుడిని కీర్తి శేషులు హాస్యబ్రహ్మ జంధ్యాల అనేక సభల్లో తొలి వచనాలుగా ప్రస్తావిస్తూ సభా ప్రాంగణాన్ని నవ్వుల జల్లులతో అలంకరించేవారు. సరదాగా నవ్వుకునే 'సంస్కారం' పదిమంది స్నేహితుల్ని సంపాదించి పెడుతుందని పెద్దలు చెబుతూవుంటారు. నవరసాలలో హాస్య రసానికి లొంగనిదేముందని ఎవరో అన్నట్టు 'నవ్వులాట'లోనూ ఎంతో ఆరోగ్యం ఉందండోయ్ అంటూ నేడు కొత్తగా వెలుస్తున్న 'లాఫర్స్ క్లబ్'లు కూడా రుజువు చేస్తున్నాయి. చావులోనూ, బతుకులోనూ నవ్వును ఆహ్వానించమని 'నవ్వుతూ బతకాలిరా తమ్ముడూ..నవ్వుతూ చావాలిరా' అంటూ మహాకవులు సినిమాల్లో పాటలు కూడా రాశారన్న సంగతి తెలిసిందే. నవ్వడం, నవ్వకపోవడం అనేది వ్యక్తిగతం అనుకోండి. కాని నవ్వించగలగడం మాత్రం కష్టతరం అన్నవిషయాన్ని అందరూ ఒప్పుకోవలసిందే. 'నవ్వు' గురించి ఇంత ఉపోద్ఘాతమా ? 'బాపురే అని మీరు అనుకోకముందే అసలు విషయానికి వచ్చేద్దాం. మన రాష్ట్రంలో కార్టూనిస్టులుగా కూసింత పేరున్న వారందరూ కలిసి ఏడాదికొకసారి జరుపుకుంటున్న కార్టూన్ ఉత్సవాలు ఇటీవల హైదరాబాద్ పబ్లిక్‌గార్డెన్‌లో 'బాపు' సాక్షిగా కార్టూన్ ప్రియుల్ని విశేషంగా అలరించాయి(నవ్వించాయి). ప్రధానంగా 'రాజకీయ కార్టూనిస్టుల' సమ్మేళనంతో నాలుగేళ్ళ క్రితం 'ఆంధ్రప్రదేశ్ పొలిటికల్ కార్టూనిస్టుల ఫోరం' ఆవిర్భవించింది. అప్పటి నుంచి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న కార్టూన్ పండుగలో ఈసారి బాపుగారు పాల్గొనడం విశేషం. ఆనాటి తొలి తెలుగు కార్టూనిస్ట్ తలిశెట్టి రామారావు, మొట్ట మొదటి రాజకీయ కార్టూనిస్ట్‌గా చరిత్ర సృష్టించిన రాంభట్ల కృష్ణమూర్తి గీసిన అరుదైన కార్టూన్లు ఈ ఉత్సవంలో చూసే అవకాశం సందర్శకులకు లభించింది. కార్టూన్ చక్రవర్తి బాపుగారి కార్టూన్‌లు లేకపోతే సందర్శకులు తాటతీస్తారనే భయంతో నిర్వాహకులు బుడుగు, బొమ్మ కార్టూన్లను బోల్డన్ని ప్రదర్శించారు. ఇక బాలి, చంద్ర, జయదేవ్, శంకు, సత్యమూర్తి, పాప, టి.వి., మాయా కామత్ లాంటి సీనియర్ ఆర్టిస్టుల కార్టూన్‌లు, ప్రస్తుతం పత్రికారంగంలో పనిచేస్తున్న నర్సిం(ఇండియాటుడే), వెంకట్(న్యూస్‌టైమ్), శంకర్(వార్త), మృత్యుంజయ, నివాస్(ఆంధ్రభూమి), సుభాని (డక్కన్ క్రానికల్) శ్యామ్‌మోహన్(ఆంధ్రజ్యోతి), శేఖర్ (ఆంధ్రప్రభ), గంగాధర్(ప్రజాశక్తి) వంటి పొలిటికల్ కార్టూనిస్ట్‌లు గీసిన రాజకీయ కార్టూన్లు, కేరికేచర్లు నేటిరాజకీయ పరిస్థితిని దుయ్యబడుతూ ప్రదర్శనలో ప్రత్యేకంగా నిలిచి తెలుగు కార్టూన్ల సత్తాను చాటాయి. ఇంకా రాగతిపండరి, గోపాలకృష్ణ, రాజు, అన్వర్, గాంధీ, విజ్జు, సరసి, బొమ్మన్ తదితర సోషల్ కార్టూనిస్టులు ప్రదర్శించిన వందలాది కార్టూన్‌లు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్టూన్ ప్రదర్శనలతోపాటుగా ప్రముఖ కార్టూనిస్ట్ మోహన్, పాండు, వండర్ ట్యూన్స్‌వారు రూపొందించిన ఏనిమేషన్ చిత్రాల లఘు ప్రదర్శనలు తెలుగు ఏనిమేషన్ చిత్రాల నాణ్యతను నిరూపించాయి. రెండు రోజులపాటు అలరించిన ఈ ఉత్సవాలను ఆంధ్రప్రదేశ్ ప్రెస్‌అకాడమీ, పొలిటికల్ కార్టూనిస్టుల ఫోరం సంయుక్తంగా నిర్వహించాయి. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి చంద్రమోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించిన కార్టూనోత్సవాలలో రాష్ట్రంలోని సీనియర్, వర్ధమాన కార్టూనిస్ట్‌లపాటు, రాష్ట్రేతర కార్టూనిస్ట్‌లు, రాష్ట్ర హోమ్‌మంత్రి దేవేందర్ గౌడ్, డాక్టర్ సి.నారాయణరెడ్డి, ప్రజాగాయకుడు గద్దర్, ఆచార్య ఎన్.గోపి, పొత్తూరి వెంకటేశ్వరరావు, దేవులపల్లి అమర్, సినీనటులు ఏవియస్, తనికెళ్ళ భరణి తదితర వేలాదిమంది కార్టూన్ అభిమానులు సందర్శకులుగా విచ్చేసి క్రోక్విల్ గీతల విన్యాసాన్ని తిలకించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆర్టిస్టులుగా, కార్టూనిస్టులుగా సుధీర్ఘానుభవం గల జయదేవ్, సోయబ్, చంద్ర, పాప, సత్యమూర్తి, టి.వి.లను అభిమానుల కోలాహలం మధ్య సత్కరించారు. మొత్తానికి ఈ ఏడాదినుంచి గౌరవప్రదమైన 'బెస్ట్ కార్టూనిస్ట్' అవార్డును ప్రవేశపెట్టి ఆలస్యంగానైనా రాష్ట్రంలోని కార్టూనిస్టులను గుర్తించిన ప్రభుత్వాన్ని అభినందించాల్సిందే.

- గంగాధర్ వీర్ల

బాపురే 'బాపు'

తెలుగువారి లోగిళ్లలో ముగ్గుగా , తెలుగు ఇంటి తోరణంగా నిలిచిన బాపు గీతల గురించి పరిచయ వ్యాఖ్యలు అవసరం లేదన్నది నిర్వివాదాంశం. బాపుగారితో కరచాలనం, బాపుగారితో మాటామంతి, బాపుగారి పక్కన నిలబడి ఫొటో తీయించుకోవాలనుకునే సాటి ఆర్టిస్ట్‌ల, అభిమానుల కోరికను మన్నించడానికన్నట్లు, ఈ ఏడాదినుంచి ప్రవేశపెట్టిన బెస్ట్ కార్టూనిస్ట్ అవార్డును అందుకోవడానికి విచ్చేసిన బాపు కార్టూన్ ఫెస్టివల్‌లో వందలాది అభిమానుల మధ్య ఒకరోజంతా గడిపారు. తనదైన శైలిలో వర్ధమాన, ప్రవర్ధమాన ఆర్టిస్టులందరికీ ఎన్నో విలువైన సూచనలు చేశారు. నిరంతర పరిశీలన, లైఫ్ స్కెచ్ సాధన చేయడమే మంచి ఆర్టిస్ట్‌గా మారడానికి కారణమవుతుందని తెలియజేసారు. మీలా బొమ్మలు బాగా గీయాలంటే ఏంచేయాలని అభిమానులు అడిగిన ప్రశ్నకు 'ఇప్పటికీ తను రోజులో పద్దెనిమిది గంటలు బొమ్మలు సాధన చేస్తూవుంటానని' చెప్పారు. కళాకారులు భవిష్యత్‌లో ఏదో ఊహించుకుని భయపడనక్కరలేదని 'కుంచెకు, కళానికి చావులేదని' ధైర్యాన్ని నూరి పోశారు. సినిమాలు తీయడం మానేశారా;? అన్న ప్రశ్నకు 'మీరు చూస్తే మళ్లీ తీస్తానని జవాబిచ్చారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 'భాగవత కథలు' (టీవీ సీరియల్) తనకు, తన ప్రాణమిత్రుడు ముళ్ళపూడి వెంకట రమణకు జీవితాశయంగా పేర్కొన్నారు. వంకర టింకర అక్షరాలు(బాపు శైలిని) ఎందుకు రాస్తున్నారని అడిగితే 'గుండ్రంగా వున్న అక్షరాలను వేరే ఆర్టిస్టులు రాస్తున్నారు కదా' అని కొంటెగా సమాధానం చెప్పారు.